www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

గురువారం 12, సెప్టెంబర్ 2024 పేజీలు : 3



# ప్రతి పేదవాడి ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ధ్యేయం

## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

గేట్ కారేపల్లి కి చెందిన పొట్లకాయల వెంకటేశ్వర్లుకి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి హైద్రాబాద్ నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు.వైద్యానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న తరుణం లో.దగ్గర బంధువు పొట్లకాయల మహేష్ హైద్రాబాద్ నుండి కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు కు సమాచారం ఇవ్వడం తో . మంత్రి పొంగులేటి శ్రీనన్న తో ఫోన్ చేసి విషయం చెప్పడం స్పందించిన మంత్రి యుద్ధప్రాతిపదికన ముఖ్యమంత్రి సహాయ నిది కింద 4.50000. నాలుగు లక్షల యాభై వేలు ఎల్ ఓ సి ఇప్పించడం జరిగింది. పేద ప్రజల ఆరోగ్యం కోసం పాటు పడే గొప్ప మనసున్న మంత్రి పొంగులేటి శ్రీనన్న కు రుణపడి ఉంటామని బాధితులు అన్నారు.

ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్)




# రాకాసితండా గ్రామంలో కేంద్ర బృందం క్షేత్రస్థాయి పరిశీలన

**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** తిరుమలాయపాలెం: ఇటీవలి భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలనకు కేంద్ర బృందం బుధవారం జిల్లాలో పర్యటించింది. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అడ్వైజర్ కల్నల్ కెపి. సింగ్ నేతృత్వంలో మహేష్ కుమార్, శాంతినాథ్ శివప్ప, ఎస్కె. కుష్వాహ, టి. నియాల్ కన్సన్, డా. శ్రీ శశివర్ధన్ రెడ్డి లతో కూడిన కేంద్ర బృందం ముగ్గురు చొప్పున రెండు బృందాలుగా జిల్లాలో పర్యటించింది. మొదటి బృందం కూసుమంచి మండలం భగత్ వీడు, ఖమ్మం రూరల్ మండలం గూడూరుపాడు, తనకంపాడు, కస్నా తాండ, తిరుమలాయపాలెం మండలం రాకాశితండా గ్రామాల్లో, రెండో బృందం కూసుమంచి మండలం మల్లాయిగూడెం, భద్రు తాండ, పాలేరు, ఎర్రగడ్డ తాండ గ్రామాల్లో పర్యటించి, భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసింది. గ్రామాల్లో ఇసుక మేటలు, మట్టి తో నిండిన పొలాలు, కొట్టుకుపోయిన వంతెనలు, రోడ్లు, దెబ్బతిన్న ఇండ్లు, సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన కుటుంబాలను కేంద్ర బృందం కలిసి, జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. పొలాల్లో జరిగిన నష్టం, తిరిగి సేద్య యోగ్యంగా పొలాన్ని తయారుచేయుటకు అగు ఖర్చును అడిగి తెలుసుకున్నారు.



# వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది రానివ్వొద్దు

## ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి

**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** ఇటీవల పాలేరు, ఆకేరు, మున్నేరు వరదల ప్రభావానికి గురైన లోతట్టు ప్రాంతాల్లో పునరుద్ధరణ, అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో ఎంపీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని అన్నారు. మౌళిక వసతుల కల్పనకు, ఇతర అభివృద్ధి పనుల నిర్వహణకు అంచనాల ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఇళ్లతో పాటు రైతుల వ్యవసాయ మిగతా2 లో..



# పట్టుపురుగుల పెంపకంతో అధిక లాభాలు

## ఉద్యానవన పట్టు పరిశ్రమ జిల్లా అధికారి లత

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /(అక్షరం న్యూస్ ): పట్టుపురుగుల పెంపకం సిరి కల్చర్ తో అధిక లాభాలు పొందవచ్చునని ఉద్యానవన పట్టు పరిశ్రమ జిల్లా అధికారి లత అన్నారు ముస్తాబాద్ మండల శివారులో ని రైతుల మల్బరీ తోట, పట్టుపురుగుల పెంపకాన్ని పట్టు పరిశ్రమ జిల్లా అధికారి జగన్ రావు తో కలిసి పరిశీలించారు అనంతరం మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో మిగతా2 లో..



# రాకాసితండా గ్రామంలో కేంద్ర బృందం క్షేత్రస్థాయి పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా రెవెన్యూ (విపత్తు నిర్వహణ) రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, రాష్ట్ర గనులు, భూగర్భ ఖనిజాల శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ లు పర్యటించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కేంద్ర బృందం పర్యటన సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను చూపిస్తూ, భారీ వర్షాలు, వరదలు సృష్టించిన విలయాన్ని బృందానికి వివరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, మండల తాసిల్దార్ పీవీ రామకృష్ణ ఎంపీడీవో షీలార్ మాజీ ఎంపీపీ బోడ మంచి మంగీలాల్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కౌలు రైతులకు పరిహారం అందించాలి...

ఆహార పంటలకు ఎకరాకు 25వేలు వాణిజ్య పంటలకు 50 వేల రూపాయలు...
కోతలకు,ఇసుక మేటలు వేసిన ఎకరాకు అదనంగా 50 వేల రూపాయలు ఇవ్వాలి...
తడిసి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయాలి..
తెలంగాణ రైతు సంఘం జిల్లా బృందం ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కి వినతి..

**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 11 (అక్షరంన్యూస్)ఖమ్మం** : ఇటీవల కురిసిన అతి భారీ వర్షాలకు దెబ్బతిన్న ఆహార పంటలకు ఎకరాకు 25000 వేల రూపాయలు వాణిజ్య పంటలకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారం అందించాలి అని సాగు భూమి కోతకు గురియై ఇసుక మేటలు వేసిన అదనంగా ఎకరాకు50 వేల రూపాయలు పరిహారం అందించాలి అని, డ్రిప్ ఇరిగేషన్, విద్యుత్ మోటార్లు డ్యామేజ్ కి పరిహారం అందించాలి అని, కస్నా తండా,వాల్య తండా, రాకాసి తండా,నానూ తండా ఇతర గ్రామాల్లో ఇండ్లలో ఉన్న ధాన్యం తడిసి పోయింది అని అట్టి ధాన్యం ప్రభుత్వం కొనుగొలు చేయాలని పరిహారం జాబితా లో కౌలు రైతుల నేరుగా నమోదు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ కార్యదర్శి బొంతు రాంబాబు అతి భారీ వర్షాల వరదలకు దెబ్బతిన్న



పంటల నష్టపరిహారం కౌలు రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు లేని రైతులకు చెల్లించాలని కోరారు. ఖమ్మం జిల్లాలో పాలేరు ఆకేరు మున్నేరు వైరా నదీ పరివాహ ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు మూలంగా వచ్చిన వరదలకు వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతినడంతోపాటు,పంట పొలాలు కోతకు గురికావడం,ఇసుకమేటలు వేసి రాళ్లు రప్పలు మిగిలిన పరిస్థితి నెలకొంది .పంట నష్టపరిహారం ఆహార పంటలకు ఎకరానికి 25000 రూపాయలు వాణిజ్య పంటలకు ఎకరాకు 50,000 రూపాయలు కోతలకు గురై, ఇసుక మేటలు వేసిన అదనంగా ఎకరాకు 50,000 రూ చెల్లించాలని.నష్టపరిహారం జాబితాలో కౌలు రైతుల పేర్లు నేరుగా నమోదు చేయాలని పట్టాదార్ పాస్ పుస్తకాలు లేని రైతులకు కూడా పరిహారం అందించాలని కోరారు.

**తడిసిన ధాన్యం ప్రభుత్వం కొనుగొలు చేస్తుంది కలెక్టర్ హామీ..**

అతి భారీ వర్షాల వరదలకు తడిసిన ధాన్యం ప్రభుత్వం కొనుగొలు చేయుటకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలంగాణ రైతు సంఘం బృందం కి హామీ ఇచ్చారు, కౌలు రైతులకు ప్రభుత్వం పరిహారం జాబితా లో పేర్లు నమోదు చేస్తామని పరిహారం పెంపుదల కోసం ప్రభుత్వం కు నివేదిక పంపుతామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా, చింత నిప్పు చలపతిరావు, కొప్పుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి దృష్టి కి అతి భారీ వర్షాల వరదలకు దెబ్బతిన్న పంటల పరిహారం కేంద్ర ప్రభుత్వం నుంచి ఎక్కువ గా వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు విజ్ఞప్తి చేశారు,గత దశాబ్దాల కాలంగా ఉన్న ప్రభుత్వం పరిహారం ఉత్తర్వులు వలన రైతులకు తీవ్రంగా నష్టం జరుగుతుంది అని,ఈ కాలంలో వచ్చిన 40 నుంచి 53 సెంటీమీటర్ల వర్షపాతం పరిగణలోకి తీసుకుని పరిహారం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది రానివ్వొద్దు



(మొదటి పేజీ తరువాయి)

భూములకు కూడా నష్టం వాటిల్లిందని, దీనిపై సర్వే చేసి, గణాంకాలు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే బాధితులకు పలు రకాలుగా అండగా నిలిచిందని, తన వంతుగా కేంద్రం నుంచి కూడా నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కేంద్రియ విద్యాలయం, ఏకలవ్య పాఠశాలల్లో పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. కొత్త రైల్వే లైన్ కు సంబంధించిన మ్యాప్ ను పరిశీలించారు. ఆనతరం మున్నేరు వరద భాదితుల సహాయార్ధం రామంతపూర్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వైస్ చైర్మన్, ఎంపీ రాంసహాయం రఘురామరెడ్డి గారి ఆధ్వర్యంలో పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది స్వచ్ఛందంగా విరాళంగా అందజేసిన చెక్కును కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు ఎంపీ అందజేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టుపురుగుల పెంపకంతో అధిక లాభాలు

(మొదటి పేజీ తరువాయి)

యాడాదంతా పంటలు తీసుకునే వెసులుబాటు ఉంటుందని తెలిపారు . నిరుద్యోగ యువతకు చక్కటి ఉపాధిని పట్టు పరిశ్రమ శాఖ అందిస్తుందని తెలిపారు సబ్సిడీ ద్వారా ఎస్సీ ఎస్టీలకు రు,4 లక్షలు ప్లాంటేషన్ తో కలిపి, ఓసి,బీసీలకు మూడు లక్షల రూపాయల సబ్సిడీ ఉందని తెలిపారు చంద్రికలు 10 ట్రేలు సబ్సిడీ ద్వారా అందజేస్తామని రెండు ఎకరాలు, రెండు ఎకరాలకు ఒక యూనిట్ కింద ఇస్తామని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉద్యానవన పట్టు పరిశ్రమ జిల్లా అధికారి లత, పట్టు పరిశ్రమ జిల్లా అధికారి జగన్ రావు, హార్టికల్చర్ ఆఫీసర్ గోవర్ధన్, రైతులు రాజేష్ శర్మ బెజ్జంకి రమేష్ వాతపు ప్రవీణ్ వాతపు రవి అరుట్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ, ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**జనగామ జిల్లా /రఘునాథపల్లి,/(అక్షరం న్యూస్) సెప్టెంబరు 11 :**

వరంగల్ ఎంపి కడియం కావ్యతో పాటు ఎమ్మెల్యే కడియం శ్రీహరిని హన్మకొండలోని వారి స్వగృహంలో కాంగ్రెస్ నాయకులు బుధవారం కలిశారు. మండలంలో నెలకొన్న సమస్యల గురించి వివరించగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రంలో డిజిటల్ గ్రంథాలయం కోసం సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారుఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్యమాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేసిందని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు ఎంపీ కడియం కావ్యను సన్మానించారు. కార్యక్రమంలో మం డల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మాజీ జడ్పీటీసీ మారజోడు రాంబాబు, మహిళ కాంగ్రెస్ జిల్లా నాయకురాలు అరూరి గంగ, పేర్నె ఉషరవి, నామాల బుచ్చయ్య, దేవేందర్ రెడ్డి, పొన్నగంటి నర్సింగ్, బొనాసి కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ





**కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 11 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలో బుధవారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన కుంకుమ పూజ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ జరుపుకున్నారు.కుంకుమార్చన కార్యక్రమం దాదాపు గంటకు పైగా సమయం తీసుకున్న అందరూ ఉపవాస దీక్షతో ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కుంకుమార్చన కార్యక్రమానికి వచ్చిన వారు పంతులు చెప్పిన విధంగా మంత్రాల ఉచ్చరణతో భక్తిపారవశంతో మునిగి పోయారు.వేద పండితులు లక్ష్మీనృసింహాచార్యులు సాంప్రదాయ బద్దంగా శాస్త్రుత్తంగా నిర్వహించారు. కుంకుమ పూజ ప్రాశస్త్యాన్ని మహిళలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు, యూత్ సభ్యులు, మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుని ఆశీర్వాదం తీసుకున్నారు.అనంతరం వినాయక మండపం వద్ద మార్కొండ రాజయ్య అన్నప్రసాదం కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## పిల్లలకి పోషకాహార పదార్థాలు ఎంతో ఆవశ్యాకమైనవి



**చొప్పదండి /కరీంనగర్, సెప్టెంబర్ 11 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణములోని అంగన్వాడీ కేంద్రం లో పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈయొక్క పోషణ్ అభియాన్ కార్యక్రమం లో పిల్లలకి పోషక ఆహారాల ఆవశ్యకత గూర్చి, పిల్లలు తీసుకునే ఆహారం గూర్చి తల్లులకి వివరించారు. అలాగే తల్లులకి కూడా రక్త హీనత గురించి, ఆకుకూరల ఆవశ్యకత గూర్చి తల్లులకి అవగాహన కల్పించారు. అనంతరం తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం లో చొప్పదండి సెక్టార్ సూపర్ వైజర్, ఇంచార్జి అంగన్వాడీ టీచర్, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## చిట్యాల పెల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం



**చొప్పదండి/ కరీంనగర్,సెప్టెంబర్ 11 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి మండలము లోని చిట్యాల పల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసీడీపీవో నర్సింగరాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి, ఐసిడి,ఎస్ సూపర్ వైజర్ రమాదేవి,పంచాయతీ కార్యదర్శి సారిక,డాక్టర్ శ్రీకాంత్, ఏఎన్ఎం సుజాత, అంగన్వాడీ టీచర్,గీతారాణి,తల్లులు, ఆశ హాజరు అయ్యారు. ఈ కార్యక్రమం లో పోషకాహర ప్రాముఖ్యత,పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత, కిచెన్ గార్డెన్,ఆరోగ్య మహిళా ప్రోగ్రాం పై అవగాహన కల్పించారు.

## గణనాథుల వద్ద పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ అడ్లూరి





**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:** వెల్గటూర్ మండలంలోని పలు మండపాల్లో కొలువు దీరిన గణనాథులను బుధవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు,ఉత్సవ కమిటీ సభ్యులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి కేంద్రాలను సందర్శించిన ఎంపీడీవో



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), సెప్టెంబరు 11: మండలంలోని కోమల్ల, గోవర్ధనగిరి అంగన్వాడీ కేంద్రాలను ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు బుధవారం సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల సంఖ్యతో పాటు గర్భిణీలకు పోషకహారం అందిస్తున్నారా.. తదితర వివరాలను ఎంపీడీవో అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పిల్లలకు, బాలింతలు, గర్భిణీలకు పోషక విలువలు కలిగిన ఆహారం సకాలంలో అందించాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సరస్వతి, అంగన్వాడీ టీచర్లు ఫాతీమా బేగం. ప్రేమలత, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కుటుంబాలకు భీమ చెక్కులు పంపిణీ



**కరీంనగర్/చిగురుమామిడి/ సెప్టెంబర్ 11(అక్షరం న్యూస్):** కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపని వారు, హుస్నాబాద్ మిల్క్ చిల్లింగ్ సెంటర్ పరిధిలోని, చిగురు మామిడి, కోహెడ, హుస్నాబాద్, అక్కన్నపేట్ మండలాలలోని కరీంనగర్ డెయిరీ పాడి రైతులు మృతి చెందిన మృతుల కుటుంబాలకు 50 వేల చొప్పున, 43 మంది పాడి రైతులకు భీమా చెక్కులను కరీంనగర్ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ శంకర్ రెడ్డి బుధవారం హుస్నాబాద్ పరిధిలోని మిల్క్ చిల్లింగ్ సెంటర్ లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ... పాడి రైతు భరోసా బీమా పథకంలో,పాల ఉత్పత్తిదారులు మరణిస్తే అతని కుటుంబానికి డెయిరీ రూ. 50,000 ఆర్థిక సహాయం అందిస్తుందని,43 మంది పాడి రైతుల కుటుంబాలకు అందజేయడం జరిగిందని వారు తెలిపారు. వారి వెంట కరీంనగర్ డెయిరీ బోర్డు డైరెక్టర్లు, నారాయణరెడ్డి, రవి, ప్రభాకర్ రావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎం. సి. సి. మేనేజర్లు కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చింతపూల నాగయ్య, మరియు రూట్ సూపర్వైజర్లు, వివిధ గ్రామాల డెయిరీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.